తెలంగాణపులతో పాటు ఆధాం కార్యంతో ఒటం వడ నాయకుడు బి. దాస తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ స్థాయిలోనే పరిశోధనా సంస్కృతిని పెంచాలి



మాట్లాడుతున్న కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

చార్మినార్: చదువంటే కేవలం పాఠ్య పుస్తకాలకు, మార్కులకు పరిమితం చేయకూడదని డిగ్రీ స్థాయిలోనే విద్యార్థుల్లో పరిశోధనా సంస్కృతిని పెంచాలనే ఉద్దేశ్యంతోనే జిజ్ఞాస-స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. తెలంగాణ కళాశాల విద్యాశాఖ ఆరేళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిజ్ఞాస-విద్యార్థి స్టడీ ప్రాజెక్టుల రాష్ట్ర స్థాయి ప్రదర్శనల ప్రారంభ వేడుక సిటీ కళాశాల అజమ్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయి నుండే విద్యార్థులలో పరిశీలన, అవగాహన, విశ్లేషణను పెంపొందిస్తే విశ్వవిద్యాలయాలల్లో పరిశోధనా ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. ఈ సంవత్సరం కళాశాల స్థాయిలో 2400కు పైగా ప్రాజెక్టులపై 12000 మంది విద్యార్థులు కృషి చేశారని.. అందులో నుంచి 1129 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అధ్యక్షతన వహించిన ఈ సభలో సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి, ఆచార్య రాజేందర్ సింగ్, డాక్టర్ డి.టి.చారి, డాక్టర్ సౌందర్య జోసెఫ్, డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ దినేష్ పాల్గొన్నారు. తొలిరోజు ఆంగ్లం, తెలుగు సబ్జెక్టుల్లో 55 ప్రాజెక్టుల ప్రదర్శన, మూల్యాంకనం సిటీ కళాశాలలో సాగింది. 2, 3వ తేదీల్లో సిటీ కళాశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరిస్తున్నారు.

## డిగ్రీ స్థాయిలోనే పరిశోధనా సంస్కృతి పెంచాలి



జిజ్ఞాస కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కమిషనర్ నవీన్ మిట్టల్

చార్మినార్,మే1: చదువంటే కేవలం పాఠ్యపుస్తకాలు, మార్కులకే పరిమితం చేయకూడదని, డిగ్రీస్థాయిలోనే విద్యార్థుల్లో పరిశోధనా సంస్కృతిని అలవాటు చేయాలని టెక్నికల్ ఎడ్యుకేషన్, భూ పరిపాలన శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. సోమవారం సిటీ కాలేజీలో నిర్వహించిన విద్యార్థుల జిజ్ఞాస కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ సిటీ కాలేజీలో ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జిజ్ఞాస కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా రంగంపై ఆసక్తి పెరిగిందన్నారు. ఈ సంవత్సరం కళాశాల స్థాయిలో 2400పైగా ప్రాజెక్టులు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. అందులో నుంచి 1129 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం విద్యార్థుల్లోని సృజనకు నాందిగా నిలుస్తుందని ప్రశంసించారు.విద్యార్థులకు ప్రత్యేకంగా విషయ పరిజ్ఞానం, పర్యవేక్షణ అందిస్తూ వారిలో నూతనోత్తేజాన్ని నింపడానికి అధ్యాపకులు కృషి చేయాలన్నారు.విద్యార్థులను పరిశోధనలవైపు మళ్లిస్తున్న అధ్యాపకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు జి.యాదగిరి, అధ్యాపకులు రాజేందర్‌సింగ్, డీటీ చారి, సౌందర్య జోసెఫ్, కుమార స్వామి, దినేశ్ పాల్గొన్నారు.

## పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలి

కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

దిశ, చార్మినార్: చదువంటే కేవలం పాఠ్య పుస్తకాలు, మార్కులకు పరిమితం కారాదని, డిగ్రీ స్థాయిలోనే విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని, అందుకే జిజ్ఞాస- స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. సిటీ కళాశాలలోని ఆజం హాల్‌లో తెలంగాణ కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిజ్ఞాస- విద్యార్థి స్టడీ ప్రాజెక్టుల రాష్ట్ర స్థాయి ప్రదర్శన సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డిగ్రీ స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిశీలన, అవగాహన, విశ్లేషణను పెంపొందిస్తే, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. సరైన తర్ఫీదు అందించి, పర్యవేక్షణ చేస్తే వారి నుంచి



మాట్లాడుతున్న నవీన్ మిట్టల్

నూతన ఆవిష్కరణలను ఆశించవచ్చని తెలిపారు. తాము చదువుకున్న అంశాలను సామాజిక కోణంలో విశ్లేషించి అందుకు అవసరమైన పరిశోధనా దృక్పథాన్ని అలవరచుకుంటే విద్యార్థులలో అవగాహన స్థాయి పెరుగుతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం ప్రాజెక్టుల సంఖ్య పెరుగుతూ వస్తుందని, ఈ సంవత్సరం కళాశాల స్థాయిలో 2400కు పైగా ప్రాజెక్టులపై 12,000 మంది విద్యార్థులు కృషి చేశారని, అందులో నుంచి 1,129 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాయని తెలిపారు. సందర్భంగా విద్యార్థులను, వారి పర్యవేక్షకులను అభినందించారు. తొలిరోజు ఆంగ్లం, తెలుగు, సబ్జెక్టుల్లో 55 ప్రాజెక్టుల ప్రదర్శన, మూల్యాంకనం సిటీ కళాశాలలో సాగింది. సిటీ కళాశాలతో పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్, నాంపల్లి తోడ్పాటునందిస్తున్నాయన్నారు. విద్యార్థులు తమ పరిశోధనాంశానికి సంబంధించిన విశేషాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్, సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి, ఆచార్య రాజేందర్ సింగ్, డాక్టర్ డీటీ చారి, డాక్టర్ సౌందర్య జోసెఫ్, డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ దినేశ్ పాల్గొన్నారు.

దిశ
Tue, 02 May 2023
https://epaper.dishadaily.com/c/72318620